# వైపరీత్యం

మా. రామకృష్ణ

గ్రోశికి కూడా మారే ప్రయోజకత్వం లేని ఆ సీనుగాడిని పట్టుకుని ఎందుకు ప్రాకులాడుతుందో ఎవ్వరికి అర్థంకాలేదు, సీనుగాడితో ఏదో ప్రత్యేకాకర్షణ వుందనుకుని ఆవిషయాన్ని అలా వదలి పెట్టెయ్యగల ఓర్పు ఎవ్వరికీ లేదు. అనాకారి, శుద్ధ అమాయకుడూ అయినటువంటి సీనులో, ఎవ్వరికి తెలియని ఆకర్షణ వుంటుందని ఎలా అనుకుంటారు. అనుకున్నా ఎలా సహించి ఊరుకోగలరు. జానకి సీనుని ప్రేమించట మనేది "వైపరీత్యాల" లిష్టులోకి వస్తుందని ప్రతివిద్యార్థి నమ్మకం. ఎంచేతనంటే సీను వెఱ్ఱి వెంగళాయి అన్న విషయంలో రెండభిప్రాయాలు లేనేలేవు. ఏది ఎలావున్నా విద్యార్థులు, ప్రొఫెసర్లు. జానకి ప్రేమ వ్యవహారం గురించి బుఱ్ఱ పాడు జేసుకోకుండా వుండలేక పోయారు.

ప్రాముఖ్యత కొంత పెరిగినా తోటి విద్యార్థుల అసూయత, ఉక్రోషాన్ని తట్టుకోలేక పోతున్నాడు సీను.

"నిన్నెలా ప్రేమించిందిరా" "నిన్న నువ్వూ జానకి సినిమాకి వెళ్ళే సారటగా" ఇలాంటి చిలిపి ప్రశ్నలకి మాటుగా చలాకీగా జవాబు చెప్పే నేర్పు, దమ్మూ సీనుకిలేదు. అమాయకంగా నవ్వి ఊరుకునేవాడు. వాళ్ళంతా దాని క్కోనం పడి చస్తున్నారు. నేను ఇట్టే దాన్ని కొట్టేసాను అని గర్వపడ్డట్టు ఎప్పుడూ కనపడే వాడు కాడు జానకి అండ్ సీను-ట్వెంటీ అండ్ థర్టీ అని గోడలమీద వ్రాసిన చిలిపి వ్రాతల్ని చూసి గుప్ చుప్‌గా ఊరుకోవటం తప్ప మరేమీ చేసేవాడు కాడు

శర్మ, సూర్యం, మూర్తి చర్చ మొదలు పెట్టారు.

"స్త్రీయొక్క మనస్తత్వం కనిపెట్టటం చాలా కష్టం. లేకపోతే సీనుతప్ప మరెవ్వడూ జానక్కి దొరకడా" అన్నాడు సూర్యం తనివిజ్ఞాన దృష్టికి అందరూ అభినందిస్తారనుకుని.

"పోవోయ్—మనస్తత్వం అట, మనస్తత్వం ఏమిటోయ్ నీ మూర్ఖత్వం కాకపోతే. గట్టిగా ప్రయత్నిస్తే దొరకదంటావా" అన్నాడు మూర్తి తన ప్రభావమంతా వినియోగిస్తే అసాధ్యమైన పనే ఉండదన్నట్టు

"దాటులు కొట్టకోయ్ ఇంటిచుట్టూ ఒక సంవత్సరం తిరిగావు జ్ఞాపకంలేదూ, ప్రయత్నిం చలేదట. నే చెప్పేదా వాడేదో వశీకరణ తంత్రం ప్రయోగించి ఉంటాడు" మంత్రాలమీద తంత్రాల మీద తనకుండే నమ్మకాన్ని వెలిబుచ్చాడు శర్మ.

చర్చ సాగించి సాగించి విసుగెత్తి లేచారు. సీనుగాడు కనపడ్డాడు. సీను ఎక్కడ కనపడినా ఏడిపించటం వీళ్ళకి పరిపాటై పోయింది.

"ఒరేయ్ సీనూ! జానకీప్రియుడా! యిటురమ్మో' కేక వేసాడు మూర్తి. ఈ బిగ్‌త్రీని చూడగానే హడలు కొట్టుకున్నాడు సీను. వినపడనట్టుగా సాగి పోబోయాడు, ముగ్గురూ వెళ్ళి ముట్టడించారు.

"ఎక్కడికిరా జానకి సన్నిధకేనా"

"ఎక్కడికో పరెందుకురా" ధైర్యంచేసి అనగలిగాడుసీను ముగ్గురూ నాలుగు అంగల్లో వచ్చే సరికి పారిపోబోయాడు చేయిపట్టుకుని ఏదో క్రిందపడింది చటుక్కున ఏరటం మొదలుపెట్టారు వాడ్ని సీను ఉడుంపట్టుకొంటున్నా.

"ప్రియమయిన ప్రభాకిరావుకి జానకి వ్రాయునది. ఇవేళ సినిమాకి వెళదాం, వస్తానంటే సీనుచేత టిక్కెట్లు తెప్పిస్తాను ముందుగానే. జవాబు సీనుచేతికివ్వవలెను'

అంతే గిర్రున తిరిగి ముగ్గురూ ఒక్కసారే మూర్ఛపోయారు

ANANDAVANI is printed by V, AZIZULLA at Deccan Times Madras
Editor & Published by V, KALIDAS, at 12, Thambu Chetty Stree